ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 28.07.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సమాజానికి ఆందోళన కలిగిస్తున్న మాదకద్రవ్యాల సవాల్ ను ఎదుర్కోడానికి, మానస్ పేరుతో ప్రభుత్వం ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.
2. ఈ రోజు ఆకావాణి మన్ కీ బాత్ లో మాట్లాడుతూ అమ్మ పేరు మీద మొక్కలు నాటే "ఏక్ పేడ్ – మా కే నామ్ మే " ప్రచారానికి విశేష స్పందన లభిస్తోందని ప్రధాన మంత్రి చెప్పారు.
3. రాష్ట్రంలో ప్రాధాన్యతా ప్రాతిపధికన చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కొరత లేదని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి తెలిపారు.
4. హైదరాబాద్ లో పాత బస్తీ బోనాలు కోలాహలంగా జరుగుతున్నాయి. దేశాన్ని శక్తివంతంగా తయారుచేసుకోవడంలో ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆకాంక్షించారు.

మన్ కీ బాత్

సమాజానికి ఆందోళన కలిగిస్తున్న మాదక ద్రవ్యాల సవాల్ ను ఎదుర్కోవడానికి ప్రభుత్వం మానస్ పేరుతో ప్రత్యేక కేంద్రాన్ని ప్రారంభించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు . ఈరోజు ఆకాశవాణి మన్ కీ బాత్ లో మాట్లాడుతూ , డ్రగ్స్పై పోరాటంలో ఇదొక పెద్ద ముందడుగు అని , 'మానస్ హెల్ప్లైన్ , పోర్టల్ కొద్ది రోజుల కిందటే ప్రారంభమయ్యాయని , '1933' టోల్ ఫ్రీ నంబర్ కూడా అందుబాటులో ఉందని ప్రధానమంత్రి చెప్పారు.

BYTE

దేశంలో అటవీ ప్రాంతం విస్తీర్ణాన్ని పెంచడానికి చేపట్టిన ఏక్ పేడ్ - మా కే నామ్ ప్రచారంలో. పెద్ద సంఖ్యలో ప్రజలు చేరడం సంతోషంగా ఉందని ప్రధానమంత్రి అన్నారు. అమ్మ పేరు మీద మొక్కలు నాటే ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని , సెల్ఫీ లను సామాజిక మాధ్యమంలో పోస్టు చేయాలనిపిలుపుఇచ్చారు.

BYTE

ప్రజా కళను ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు , వర్ధమాన కళాకారులను ఒకే వేదికపైకి తీసుకురావడానికి ప్రాజెక్ట్ పరీ ఒక ప్రధాన మాధ్యమంగా మారుతోందని ప్రధానమంత్రి అన్నారు.

కళ, సంస్కృతి ప్రేమికులు పబ్లిక్ ఆర్ట్పై మరింత కృషి చేయాలని కోరారు .

BYTE

అస్సాం లోని అహోం రాజ వంశ మృతదేహాలను, వారి విలువైన వస్తువులను సంప్రదాయబద్ధంగా ఉంచిన చరాయిదేవ్ మొయిదామ్స్ కు యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు లభించడం పట్ల ప్రధానమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ జాబితాలోఇది భారతదేశంలోని 43వ ప్రదేశం అని, ఈశాన్య ప్రాంతంలో ఈ

జాబితాలో మొట్టమొదటిదని చెప్పారు. ఇది ప్రజలు తమ భవిష్యత్ ప్రయాణ ప్రణాళికల్లో ఖచ్చితంగా చేర్చు కోవలసిన ప్రదేశమని అన్నారు.

BYTE

రేపు ప్రపంచ పులుల దినోత్సవం గురించి ప్రస్తావిస్తూ, పులుల సంరక్షణలో ప్రజల చురుకైన భాగస్వామ్యం వల్ల పులుల సంఖ్య పెరిగిందని నరేంద్ర మోదీ అన్నారు. మన సంస్కృతిలో అంతర్భాగంగా ఉన్న పులుల సంరక్షణకు దేశంలోని వివిధ ప్రాంతాలలో జరుగుతున్న కృషిని ప్రధానమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ లోని నల్లమల కొండలపై నివసించే చెంచులు టైగర్ ట్రాకర్ల తో వన్యప్రాణుల సంచారం గురించి సమాచారాన్ని సేకరించడం గురించి, ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమాలపై నిఘా పెట్టడం గురించి ఈ సందర్భంగా ప్రధాని ప్రస్తావించారు.

BYTE

ఆగస్టు 7వ తేదీన 'జాతీయ చేనేత దినోత్సవం' గురించి గుర్తు చేస్తూ , స్థానిక ఉత్పత్తులను సోషల్ మీడియాలో 'హ్యాష్ట్యాగ్ మై ప్రోడక్ట్ మై ప్రైడ్ ' పేరుతో అప్ లోడ్ చేయాలని సూచించారు. చేనేతతో పాటు నేడు ఖాదీ కి కూడా ఆదరణ పెరిగిందని, ఖాదీ గ్రామోద్యోగ్ టర్నోవర్ మొదటిసారిగా లక్షన్నర కోట్ల రూపాయలు దాటిందని నరేంద్ర మోదీ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన ఆగస్ట్ నెల విప్లవ మాసం అని, ఖాదీని కొనడానికి ఇది మంచి సమయం అని పేర్కొన్నారు.

BYTE

ఆగస్టు 15వ తేదీ సమీపిస్తోందని అంటూ, ఇప్పుడు ఆగస్టు 15వ తేదీకి 'హర్ ఘర్ తిరంగా అభియాన్' అనే మరో ఉద్యమం అనుసంధానమైంద నీ,

త్రివర్ణ పతాకం పట్ల ఉన్న  ఆనందం,  ఉత్సాహం ప్రజలందరినీ ఒకరికొకరిని కలుపుతాయని ప్రధాని అన్నారు.

BYTE

పారిస్ లో జరుగుతున్న ఒలింపిక్స్ లో పాల్గొంటున్న భారత క్రీడాకారులకు ప్రధానమంత్రి అభినందనలు తెలిపారు. ప్రజలంతా మన క్రీడాకారులను ప్రోత్సహించాలని పిలుపు ఇచ్చారు.

**<u>ఎంకె బి- రియాక్షన్</u>**

ప్రధాన మంత్రి మన్ కీ బాత్ ప్రసంగం పై పలువురి స్పందన

బైట్స్

అనౌన్స్ మెంట్

ప్రధాన మంత్రి మన్ కీ బాత్ ప్రసంగం తెలుగు అనువాదాన్ని ఆకాశవాణి ఈ రాత్రి 8 గంటలకు పునప్రసారం చేస్తుంది.

**<u>ఉత్తమ కుమార్</u>**

రాష్ట్రంలో ప్రాధాన్యత ప్రాతిపదికన చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కొరత లేదని, వాటి పనులను సకాలంలో పూర్తి చేయాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ ఉదయం హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్లు ఇతర ఉన్నత అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో నిర్దేశిత

లక్ష్యాలకు అనుగుణంగా ప్రాజెక్టుల పనులను సకాలంలో పూర్తి చేయాలని వారిని ఆదేశించారు. పనుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని, అలాగే సకాలంలో పూర్తి చేసిన వారి సేవలను ప్రభుత్వం గుర్తిస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

**బోనాలు**

హైదరాబాద్ లో ఈ రోజు పాతబస్తీ బోనాలు కోలాహలంగా జరుగుతున్నాయి. లాల్ దర్వాజా సింహ వాహిని అమ్మవారి ఆలయంలో బోనాల సంబరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుఝాము నుంచే అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. అక్కన మాదన్న ఆలయం, ఉమ్మడి దేవాలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అమ్మవారి ఆలయాల్లో అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు. చార్మినార్ లోని భాగ్యలక్ష్మి అమ్మవారిని మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి దర్శించుకొని ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. (పిటిసి)

**బోనాలు- కిషన్ రెడ్డి**

బోనాల ఉత్సవాల సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అంబర్ పేటలోని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. కిషన్ రెడ్డి దంపతులు బోనాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. (SDP)

**సెలవు**

రాష్ట్ర పండుగ బోనాలు సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం రేపు సెలవు దినం ప్రకటించింది. స్కూళ్ళు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలకు రేపు సెలవుగా ప్రకటించారు.

(పిటిసి)